1993
నుండి
నిరంతర
ప్రచురణ
శ్రీఖర : మార్గశిరము
డిసెంబరు 2011

తెలుగుజాతి పత్రిక

# నడుస్తున్న చరిత్ర

వెల : రూ.10/-





తెలుగు భాషా సంస్కృతుల పరిరక్షణకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో ప్రత్యేక మంత్రిత్వశాఖను ఏర్పరచాలని, తెలుగుకోసం ప్రపంచస్థాయి సచివాలయాన్ని నెలకొల్పాలని మారిసస్‌లో జరిగిన ప్రపంచ తెలుగు మహాసభలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించాయి. ప్రపంచమంతటా తెలుగు బోధనకు పాఠ్యపుస్తకాలు, ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వాలని, సాంస్కృతిక బృందాలను పంపాలని మహాసభలు కోరాయి.





నల్లమలలో చెంచు ప్రపంచం బతుకు కతలు




తెలుగే ఊపిరిగా
తెలుగు పద్యంపై పట్టుతో
కీర్తిగాంచిన కవి...
తెలుగు భాషోద్యమానికి
అండగానిలిచిన
'మల్లెమాల'

# నిండైన జీవితం గడిపిన తెలుగుతేజం 'మల్లెమాల'



2003-తెలుగు భాషోద్యమసమాఖ్య ఆవిర్భావసభలో మూడవ వ్యక్తి




2010 - సమాఖ్య నిర్వహించిన నిరసన సభలో రెండవ వ్యక్తి

'మల్లెమాల' కనుమరుగయ్యారు. 1924 ఆగస్టు 15న పుట్టి 2011 డిసెంబరు 11 వరకూ జీవించిన మల్లెమాల సుందరామిరెడ్డి గారు తన 88వ ఏట కొద్దిరోజుల అనారోగ్యంతో బాధపడి, తనువు చాలించారు. ఎంతో నిండైన బ్రతుకు ఆయనది. చెప్పుకోదగ్గ మనిషిగా తెలుగువారి చరిత్రలో తనదైన వెలుగు ప్రసరించి మరీ వెళ్లిపోయారు.

పైన మీరు చూస్తున్న ఫొటోల్లో ఒకటి : 2003 ఫిబ్రవరి 21న అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవంనాడు హైదరాబాదులో తెలుగు భాషోద్యమసమాఖ్య ప్రారంభసభలో గంభీరంగా నిలబడ్డ 'మల్లెమాల'ను చూడండి. రెండవ ఫొటోలో 2010న అదే రోజున హైదరాబాదులో సమాఖ్య నిర్వహణలో జరిగిన నిరశనదీక్షలో ప్రసంగిస్తున్న మల్లెమాలను చూడండి. ఈ ఎనిమిదేళ్లుగా ఆయన ప్రతినెలా 'నడుస్తున్న చరిత్ర'కు చదువరి. పత్రికను, భాషోద్యమాన్నీ ఎంతో ప్రేమించి అక్కున చేర్చుకున్నారు. పత్రిక పోస్టులో చేరిన రోజు నుండీ నాలుగైదు రోజులపాటు ఎక్కడకు వెళ్లినా ఆ సంచికను తన చేతిలో ఉంచుకొనేవారు. పూర్తిగా చదవనిదే మరొకరికి ఇచ్చేవారు కాదు. 'నడుస్తున్న చరిత్ర' తన అభిమాన పత్రిక అని సభల్లో చెప్పేవారు. తెలుగు భాషాసాహిత్యాలు ఆయన ఊపిరి.

ఆయన సాధారణమైన వ్యక్తి కాదు. బీదరికంలోంచి, అవిద్యలోంచి స్వయంప్రకాశంగా ఎదిగిన కృషీవలుడు. అలతిఅలతి మాటలతో కమ్మటి తెలుగు పద్యాలను ఆశువుగా చెప్పినవాడు. వేలాది పద్యాలు ఆయన కలం నుంచి జాలువారాయి. 'ఇదీ నా కథ' అంటూ ఆయన కొద్దినెలల క్రితం వ్రాసుకున్న ఆత్మకథ పెద్ద సంచలనాన్నే కలిగించింది. ప్రతివారూ చదవదగ్గ గొప్ప రచన అది. కాని, దానిలో ఆయన సినీరంగంలోని కొందరు నాటి, నేటి ప్రముఖులతో తన సంబంధాల్లో కలిగిన అనుభవాలను వెల్లడించడం ఆయన పట్ల పెద్దపెద్దవారికే భయాన్ని, ఆందోళనను కలిగించాయి. ఇదంతా ఆయనకు వేదనను మిగిల్చింది. దానితోపాటు శారీరక అనారోగ్యం తోడై ఆయన ఇంటిలోనే గడుపవలసి వచ్చింది.

చిత్ర నిర్మాణంలో ఎన్నో సాహసాలు చేసిన, 25 చిత్రాలు నిర్మించిన గొప్ప సినీ నిర్మాత. అందరూ పిల్లలే పాత్రధారులుగా బాలరామాయణం చిత్రాన్ని నిర్మించారు. తన సొంతశైలిలో పద్యాలతో 'మల్లెమాల రామాయణం' వ్రాశారు. ఆయన రచించి ప్రచురించిన పుస్తకాలన్నీ ఆణిముత్యాలు. ఆయన కుమారుడు శ్రీ శ్యాంప్రసాద్‌రెడ్డి ఆయన నుంచి సినీ నిర్మాతగా వారసత్వాన్నందుకొన్నాడు. నేటి ప్రముఖ తెలుగు సినిమా నిర్మాతల్లో ఆయనొకరు.

జీవితాన్ని ఒక సవాలుగా తీసుకొని విజయవంతంగా ఎగసిన 'మల్లెమాల' కష్టసుఖాలను, లేమినీ కలిమినీ అనుభవించినవాడు. అన్నివిధాలుగా జీవితంలో తనదైన అత్యున్నత స్థాయికి ఎదగాలని నిరంతరం శ్రమించి విజయాన్ని అందుకొన్నవాడు. క్రమశిక్షణకు, నిజాయితీకి మారుపేరు, నిర్మొహమాటి. అయినా సినీ మాయారంగంలో అంతగా ఎదిగారంటే అది ఆయన ప్రత్యేకత. ఆయన ఆజానుబాహువు మాత్రమే కాదు, తలవంచని వీరుడు కూడా.

సెప్టెంబరు 2న ఆయన నాకు ఫోన్‌చేసి, నవంబరు 6న తన మనమరాలు పెళ్లి జరగబోతోందనీ, దానికి తప్పనిసరిగా రావాలనీ కోరారు. 'ప్రాణంతో మాత్రమే ఉన్నాను, ఇంట్లోనే ఉంటున్నాననీ' చెప్పారు. మనసు కలచివేసింది. మిత్రులు వేణుగోపాలరెడ్డి గారితో కలసి హైదరాబాదులో వారింటికివెళ్లి గంటకుపైగా ప్రక్కనే కూర్చొన్నాను. మంచంపై పడుకొనే మాట్లాడారు. ఎన్నో సంగతులు, జీవితానుభవాలు, చెప్తుంటే మనసు కలచివేసింది. మాట్లాడుతూనే ఆయన గొంతు బొంగురుపోయింది. ఆయన కండ్లలో నీరు.

డిసెంబరు 11న ఆయన మరణవార్త విన్నపుడు కన్నీరు తుడుచుకోవడం, మౌనంగా బాధపడడమే నాకు చేతనైంది.

- సామల రమేష్‌బాబు

## వినమ్ర నివేదన ...



**ఎస్.పి.వై.రెడ్డి, బి.ఇ.,**
**భారత పార్లమెంటు సభ్యులు**
**నంది సంస్థల అధినేత, నంద్యాల.**
**నడుస్తున్న చరిత్ర పోషకులు**

'గుప్త సంపద' అనే మాట ఈ మధ్య బాగా ప్రచారంలోకొచ్చింది. నల్లధనాన్ని కూడా గుప్తసంపద గా పిలువవచ్చునోలేదో గాని, దాన్ని ఎక్కడో దాచిపెడితే అది గుప్తసంపదే అవుతుంది కదా! కాని, ఈ మాట ఇప్పుడు వెంటనే యిస్తున్న అర్థం అది కాదు. దేవాలయ గర్భగృహంలో, శిల్పాల చాటున, శిథిల దేవాలయాల్లో, పురాతన చరిత్రగల శిథిల కట్టడాల్లో - రాజులో, మహారాజు లో దాచివుంచిన ఒకనాటి సంపద అనే అర్థంలో ఇప్పుడీమాట అర్థమవుతోంది- తిరువనంతపురం దేవాలయంలో దాచిన అపారమైన గుప్తసంపద బయటపడగానే దేశమంతా - ముఖ్యంగా దక్షిణభారతంలో - ఎక్కడ, ఏ గుళ్లో సంపద వుందోననే ఆలోచనలు, ఊహలు ఎక్కువయ్యాయి. గతంలోకూడా ఇలాంటి వాటికోసం దొంగల ప్రయత్నాలు జరిగినా, ఇప్పుడు తీవ్రంగా వెతుకులాట మొదలైంది. మన రాష్ట్రంలో ఎక్కడచూచినా ఇవే వార్తలు! గుప్తసంపదలో బంగారమే కాదు, అపూర్వమైన నాణేలే కాదు, విలువైన అపురూపమైన జ్ఞాపికలు, శిల్పాలు కూడా ఉన్నాయి. శాతవాహనుల కోట శిథిలాలు, ధూళి కట్ట బౌద్ధస్థూపం.. ఇంకా ఎన్నో చోట్లు. ప్రభుత్వం వెంటనే మేల్కొని దేవాలయాలకు, ప్రాచీన కట్టడాలకు మరింత భద్రతను కలిగించవలసి ఉంది. ఈ విషయంలో జరిగే అన్ని లోపాలకు ప్రభుత్వమే బాధ్యత వహించవలసి ఉంటుంది. ప్రజల సహకారాన్ని కూడగట్టుకొని ప్రభుత్వం యీ బాధ్యతను నెరవేర్చాలి. ఇందులో ఏ మాత్రం విఫలమైనా చరిత్ర క్షమించదు.

**ఈ పత్రికలో రచయితలు వ్యక్తం చేసే అభిప్రాయాలు వారి స్వంతం. వారితో పత్రిక యాజమాన్యం, సంపాదకుడు ఏకీభవించవలసిన అవసరం లేదు.**

మారిషస్‌లో ఈనెల 8,9,10 తేదీలలో జరిగిన ప్రపంచ తెలుగు మహాసభలు కూడా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో తెలుగుకు ప్రత్యేక మంత్రిత్వశాఖ కావాలని కోరుతూ మన రాష్ట్ర ప్రతినిధులుగా వెళ్లిన మంత్రుల సమక్షంలో తీర్మానించాయి. మన ముఖ్యమంత్రి ఇప్పటికైనా పెదవి విప్పుతారా?

26,27 పుటలలో




## లోపలి పుటలలో....


| | | |
|---|---|---|
| **అమ్మా తెలుగు మీడియంలో చదివించవూ...** | **అరుణ పప్పు** | 6 |
| **సంపాదక హృదయం** : చరిత్రను నిర్మించవలసింది మనమే... | | 7 |
| **చూపు** : నోటిభాషకీ రాతభాషకీ అంతరం విపత్తుకి... | **జయధీర్ తిరుమలరావు** | 9 |
| తెలుగుసిరి : దేశదేశాలకు తెలుగు | **ఆర్వీయస్ సుందరం** | 11 |
| **భాషల లెక్క చెబుతారు** | | 12 |
| ప్రత్యేక వ్యాసం : చెన్నైనగు అధ్యయన ప్రశస్త కేంద్రం | **కస్తూరి విశ్వనాథం** | 13 |
| **పర్యావరణం** : ముళ్ళపెరియార్ చిక్కుముళ్ళు! | **వె. సునీత** | 16 |
| **వారసత్వ సంపద** : ధూళికట్ట బౌద్ధస్థూపం విధ్వంసం | **సంకేపల్లి నాగేంద్రశర్మ** | 18 |
| **నల్లమలలో చెంచు ప్రపంచం బతుకు కతలు... 10** | **తోకల గురవయ్య** | 20 |
| **స్పందనలు** | | 24 |
| **మారిషస్ ప్రపంచ తెలుగు మహాసభలు** | | 26 |
| **తెలుగు సంస్కృతాలకులంకె** | **కరణం బాలసుబ్రహ్మణ్యంపిళ్లై** | 28 |
| **తెలంగాణ మాండలిక కథ** : మాన్నెం | **జూపాక సుభద్ర** | 31 |
| **మహిళలకోసం** : శిథిలాలయాలు మన గ్రంథాలయాలు | **విజయ బక్ష్** | 35 |
| **వ్యాఖ్యానం** : మరణ శిక్షలులేని సమాజాన్ని.... | **చలసాని నరేంద్ర** | 37 |
| **ప్రాచీన సాహిత్యం** : 'సింహాసన ద్వాత్రింశిక' | **జయంతి పాపారావు** | 39 |
| **తెలుగు నుడి** : తెనుఁగు - తోఁబుట్టువులు - 6 | **మారేపల్లి రామచంద్రశాస్త్రి** | 42 |
| **పుస్తక సమీక్షలు** | | 47 |
| **గ్రంథాలయం** | | 49 |
| **సాహితీరంగ వార్తలు** | | 50 |


కవితలు : సి. నారాయణరెడ్డి, సప్రం గణేష్‌బాబు, బండారు జ్యోతి స్వరూపరాణి, అడిగోపుల వెంకటరత్నమ్, పి.ఎల్. శ్రీనివాసరెడ్డి

కార్టూన్లు : సరసి, ఎ.వి.యం

ఫొటోలు :**తమ్మా శ్రీనివాసరెడ్డి** కంప్యూటీకరణ : **లావేటి త్రివేణి, షాకీరా**


సంపాదకుడు : **డా॥ సామల రమేష్‌బాబు**

**నడుస్తున్న చరిత్ర**, జి-2, శ్రీవాయుపుత్ర రెసిడెన్సీ, హిందీ కళాశాల వీధి, మాచవరం, విజయవాడ-520004. *e-mails:* ncharithra@rediffmail.com; ncharithra@gmail.com
దూరవాణి: (కార్యాలయం) 0866 - 2439466 సంపాదకుడు : 98480 16136


రచయితలకు విజ్ఞప్తి : మీ రచనలతోపాటు, హామీ పత్రాన్ని తప్పక జతపరచాలి. ఆ రచన ఏ ఇతర పత్రిక పరిశీలనలో లేదనీ కేవలం నడుస్తున్నచరిత్రలో ప్రచురణకు మాత్రమే పంపుతు న్నామని హామీ పత్రంలో వ్రాయాలి. మీ పేరు, పూర్తి చిరునామా, ఫోను నెంబరు తెలియపరచాలి.



# చందాదారులకు విన్నపం

● జనవరి 2012 సంచిక నుండి పత్రిక చందాను ఒక సంవత్సరానికి రు.150లు (సంస్థలకు రు. 250లు)గా నిర్ణయించక తప్పలేదు. చందాదారులు సహకరించగోరుతున్నాము. మూడేండ్లకు గాను ఒకేసారి చందాను చెల్లించేవారు రు.400లు (సంస్థలకు రు.650లు) చెల్లించవచ్చు. శాశ్వతచందా పద్ధతి ఇప్పటికి నిలుపుచేస్తున్నాము.

● చందాకాలం పూర్తి అయినా, ఎంతోమందికి పత్రికను క్రమంతప్పకుండా పంపిస్తూనే ఉన్నాం. ఇకపై పంపించజాలము.చందాకాలం పూర్తిఅయిన వారందరికీ యీ నెల నుండీ పత్రికను పంపడం నిలుపుచేస్తున్నాం. దయచేసి తమ చందాలను కొనసాగించడానికి కొత్త ధరలప్రకారం చందాసొమ్మును పంపించవలసినదిగా కోరుతున్నాము.

● పత్రిక చందాను ఎం.ఒ. చేయవచ్చు. లేదా ఏదైనా బ్యాంకు డి.డి. పంపవచ్చు. ఆన్‌లైన్ అకౌంట్‌లో పంపితే, ఆ సంగతిని కార్యాలయా నికి ఫోన్‌లో దయచేసి తెలియజేయండి.

● ఎన్నో ఏళ్లుగా పత్రిక చందాలో ఎటువంటి పెంపుదల లేకుండా వుంచాం. కాని, ఇప్పుడు తప్పలేదు. దయచేసి అందరూ సహకరించ ప్రార్థన.

– సంపాదకుడు/ప్రచురణకర్త.

తెలుగుజాతి పత్రిక
**నడుస్తున్నచరిత్ర**
మాసపత్రిక
• స్వభాష • స్వదేశీ • స్వాభిమానం

భాషాసంస్కృతులనూ అనంత విజ్ఞానాన్నీ పెంపొందించుకొంటూ సమసమాజ నిర్మాణదిశగా ఉద్యమ చైతన్యంతో ముందుకుసాగే తెలుగుజాతి వేదిక.

సంపాదకుడు **డా॥ సామల రమేష్‌బాబు**

## • చందా వివరాలు •

| | | వ్యక్తులకు | సంస్థలకు |
|---|---|---|---|
| 3 సం॥ (36 సంచికలు) | : | రూ.400 | రూ.650 |
| 1 సం॥ (12 సంచికలు) | : | రూ.150 | రూ.250 |

ఎం.ఓ. లేదా విజయవాడలో చెల్లునట్లు బ్యాంకు డి.డి.ని 'నడుస్తున్న చరిత్ర' పేర పంపాలి. చెక్కు పంపేట్లయితే దయచేసి అదనంగా రు.30 లు చేర్చి పంపండి.
ఆంధ్రా బ్యాంక్, మాచవరం, విజయవాడ ఆన్‌లైన్ అకౌంట్
**037111100000131**

## చందాదారులకు సూచనలు

మీ చందా కాలం ముగింపు తేదీ - పత్రిక కవరుమీద మీ చిరునామా పై భాగంలోనే ఉంటుంది. గమనించండి.

మీ చందా పూర్తయితే దయచేసి వెంటనే చందా పంపించండి. ఎం.ఒ.గాని డ్రాఫ్టుగాని పంపండి.

**చందాలు, రచనలు, ఉత్తరాలు పంపుటకు చిరునామా**

**నడుస్తున్న చరిత్ర**
జి-2, శ్రీవాయుపుత్ర రెసిడెన్సీ, హిందీ కళాశాల వీధి,
మాచవరం, విజయవాడ-520 004
దూరవాణి: *0866-2439466* సంపాదకుడు: *9848016136*

**చందాదారులుగా చేరండి. ప్రతినెలా పత్రికను పోస్టులో పొందండి**

**Subscription Rates for foreign countries :**
Per annum : U.S. $ 20 For 5 years : U.S. $ 100
Payable to *Nadustunna charithra* at vijayawada

Address for correspondence :
Nadustunna Charithra, G.2, Sri Vayuputra Residency,
Hindi College Street, Machavaram, Vijayawada - 520004.
Phone : 0866-2439466(Office) 9848016136(Editor)
e-mails: ncharithra@rediffmail.com
ncharithra@gmail.com

www.kinige.com

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=506**